తెలంగాణ ప్రభుత్వం
# పౌరసరఫరాల శాఖ కార్యాలయం
సోమాజిగూడ, హైదరాబాద్ 500082

పత్రిక ప్రకటన : తేదీ : 22.08.2018

# రైస్ మిల్లు యజమానిపై పీడీ కేసు నమోదు

రేషన్ బియ్యం అక్రమ రవాణాకు పాల్పడుతున్న సూర్యాపేట జిల్లాకు చెందిన రైస్ మిల్లు యజమాని ఇమ్మాడి సోమ నర్సయ్యపై పీడీ కేసు నమోదైంది.

సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం, తొండ గ్రామానికి చెందిన, సంతోష్ రైస్ ఇండస్ట్రీస్ యజమాని ఇమ్మాడి సోమ నర్సయ్య (45), తండ్రి పేరు గోపినాథ్, గత కొంతకాలంగా వరంగల్, ఖమ్మం, తదితర జిల్లాల్లో అక్రమంగా రేషన్ బియ్యం వ్యాపారం కొనసాగిస్తున్నాడు. కార్డుదారుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి రీసైక్లింగ్ చేసి, ఇతర రాష్ట్రాలకు తరలించి అధిక ధరకు అమ్ముతున్నట్లుగా పౌరసరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు గుర్తించారు. ఇతనిపై ఇప్పటికే 9 క్రిమినల్ కేసులు నమోదయ్యాయి.

గత కొంతకాలంగాల సోమ నర్సయ్య కదికలపై పౌరసరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ టాస్క్‌ఫోర్స్ బృందం నిఘా ఉంచింది. అతనిపై బియ్యం అక్రమ రవాణాకు సంబంధించి ఉన్న కేసుల జాబితాను వరంగల్ పోలీస్ కమిషనర్ డా. వి. రవిందర్, ఐపిఎస్ సమర్పించగా, బుధవారం నాడు కమిషనర్ గారు సోమ నర్సయ్యపై పీడీ కేసు నమోదు చేశారు.

రేషన్ బియ్యం అక్రమ రవాణాకు సంబంధించి 2015 సెప్టెంబర్ 9న సోమ నర్సయ్యపై మొదటి కేసు నమోదైంది. ఆ తరువాత 2016లో జూన్ 10న 3 కేసులు, సెప్టెంబర్ 10న ఒకటి, 2017లో ఏప్రిల్ 8న, ఆగస్టు 28న, నవంబర్ 16న, 2018లో మార్చ్ 8న ఒక్కొక్కటి చొప్పున మొత్తం 9 క్రిమినల్ కేసులు నమోదయ్యాయి.

రేషన్ బియ్యం అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారి కఠిన చర్యలు తీసుకుంటామని, క్రిమినల్ కేసులు, పీడీ కేసులు నమోదు చేస్తామని పౌరసరఫరాలశాఖ కమిషనర్ శ్రీ అకున్ సబర్వాల్ హెచ్చరించారు.

---

పౌరసరఫరాల శాఖ కార్యాలయం నుంచి జారీచేయబడినది